# ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్

## కృష్ణాజిల్లా M.P.T.C ల సంఘం

విజయవాడ,
15-4-2015.

### ఆహ్వానము

## మన కోసం ! మన గ్రామాల ప్రజల కోసం !!

# కృష్ణాజిల్లా M.P.T.C ల సదస్సు

## 28-4-2015, మంగళవారం, ఉ॥ 10 గం॥కు, జ్యోతికన్వెన్షన్ లో, విజయవాడ

**ప్రియమైన M.P.T.C మిత్రులారా !**

పంచాయతీరాజ్ ఉద్యమాలకు పుట్టినిల్లు మన కృష్ణాజిల్లా. స్థానిక ప్రభుత్వాల ఉద్యమాల ఖిల్లా మన కృష్ణాజిల్లా. 1995 సం॥ నుంచే మన రాజేంద్రప్రసాద్ గారి నాయకత్వంలో **మన కృష్ణాజిల్లా సర్పంచ్‌ల, ఎం.పి.టి.సిల, ఎం.పి.పిల, జడ్.పి.టి.సిల ఉద్యమాలకు రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచింది**. రాజ్యాంగబద్ధంగా మనకు రావాల్సిన నిధులు, విధులు, అధికారాల సాధన కోసం జరిగే పోరాటాలకు మన కృష్ణాజిల్లా నుంచే నాందీ ప్రస్తావనలు జరిగాయి. ఆ నేపథ్యంలోనే మన సర్పంచ్‌లకు, ఎం.పి.టి.సిలకు, ఎం.పి.పిలకు, జడ్.పి.టి.సిలకు ఆనాడే చారిత్రాత్మకమైన అనేక డిమాండ్లను, కోర్కెలను సాధించుకొన్నాము. ఏ ఆలోచనైనా, ఏ ఉద్యమమైనా మన కృష్ణాజిల్లా నుంచే ప్రారంభమైంది. **మన జిల్లా నాయకుడు రాజేంద్రప్రసాద్ ఇచ్చే పిలుపునందుకొని, మనల్ని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని ఆంధ్రా-తెలంగాణా రాష్ట్రాలలోని 22 జిల్లాలలోని ఎం.పి.టి.సిలు, సర్పంచ్‌లు, ఎం.పి.పిలు, జడ్.పి.టీ.సిలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్** మన **అడుగుజాడలలో నడిచి స్థానిక ప్రభుత్వాల ఉద్యమాలలో పాల్గొన్నారంటే అతిశయోక్తికాదు**. రాష్ట్రానికి పటిష్టమైన నాయకత్వాన్ని అందించిన ఘనమైన చరిత్ర కలిగిన జిల్లా మనది. **రాష్ట్రంలోని సర్పంచ్, ఎం.పి.టి.సి, ఎం.పి.పి, జడ్.పి.టి.సిలకు ఏమైనా సమస్యలు వస్తే మన కృష్ణాజిల్లా వైపే చూస్తారనడంలో సందేహంలేదు**. ఇంత ఘనచరిత్ర కలిగిన మన కృష్ణాజిల్లా ఎం.పి.టి.సిలం **"కృష్ణాజిల్లా ఎం.పి.టి.సిల సంఘం"** ఏర్పాటు చేసుకున్న తరువాత **రాజేంద్రప్రసాద్‌గారి నాయకత్వంలో మన ఎం.పి.టి.సిల, ఎం.పి.పిల, జడ్.పి.టి.సిల, కౌన్సిలర్స్, కార్పొరేటర్ల, సర్పంచ్‌లకు చెందిన అనేక సమస్యలపై ఎంతో కృషి చేసిన, చేస్తున్న సంగతి మీకు విధితమే. రాజేంద్రప్రసాద్ గారి వారసులుగా ఆయన అండదండలతో మనం ఇంకా ఎన్నో సాధించుకోవాలి. మన కృష్ణాజిల్లా పేరుప్రఖ్యాతులు మనం నిలబెట్టాలి.**

### పంచాయతీరాజ్ ఉద్యమాలకు పుట్టినిల్లు మన కృష్ణాజిల్లా

అందులో భాగంగానే కొన్ని సాధించి జి.ఓలు తెచ్చుకోగలిగాము. మరికొన్ని గౌరవవేతనాల పెంపుదల, రూ.846 కోట్ల విద్యుత్ బకాయిల మాఫీ, ఏకగ్రీవ పంచాయతీలకు నజరానాల నిధులు విడుదల మొ॥ వాటికి కూడా **ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు** గారు అంగీకరించినారు. **గౌరవనీయ మంత్రులు శ్రీ అయ్యన్నపాత్రుడు గారు, శ్రీ పి.నారాయణగార్లు** కూడా అంగీకరించినారు. వారు ఆ ప్రతిపాదనల ఫైళ్ళను కూడా ముఖ్యమంత్రిగారికి పంపించుచున్నారు. త్వరలోనే ముఖ్యమంత్రిగారు వాటిని ప్రకటించనున్నారు. కేవలం ఇవి సాధించుకొంటేనే సరిపోదు. మన ఎం.పి.టి.సిలం సాధించుకోవాల్సినవి ఇంకా అనేకం ఉన్నాయి. అవి **ఎం.పి.టి.సిలకు ప్రొటోకాల్, గౌరవం, ప్రత్యేక నిధులు, మార్కెటింగ్ యార్డు-దేవాలయ కమిటీలలో సభ్యత్వాలు, ఆగస్టు 15కు జాతీయ జెండా వందనం చేసే అధికారం, ఇంకా వివిధ కమిటీలలోను, సంస్థలలోను సభ్యులుగా నియామకం** మొ॥వి ఇంకా అనేక డిమాండ్లను, కోర్కెలను కూడా మనం సాధించుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు మనం మన ప్రధానమైన డిమాండ్ గౌరవవేతనం మీదే దృష్టిపెట్టి పనిచేశాము. అది అయిపోగానే మిగతా డిమాండ్ల మీద కూడా దృష్టిపెట్టి పనిచేసి అవికూడా సాధించుకుందాము. మనం అనుకున్నవన్నీ సాధించుకోవాలంటే మనలో పట్టుదల, ఐకమత్యం, త్యాగం ముఖ్యం. గతంలో ది.8-2-2007న పశ్చిమగోదావరి జిల్లా ఎం.పి.టి.సిల ఉద్యమంలో పాల్గొన్న మన రాజేంద్రప్రసాద్‌గారి మీద, మరో 36 మంది ఎం.పి.టి.సిల మీద (కాంగ్రెస్, తెలుగుదేశంకు చెందినవారు. అందులో 9 మంది మహిళలు ఉన్నారు.) నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి 5 రోజులు ఏలూరు సబ్‌జైలులో ఉంచి మన ఎం.పి.టి.సిల మీద, రాజేంద్రప్రసాద్‌గారి మీద కక్షసాధింపులకు అప్పట్లో ప్రభుత్వం పాల్పడింది. ఆ 5 రోజులు వారు జైలులో చలిలోనే, కటిక నేలమీదే పడుకొని, బయటనుంచి భోజనం కూడా రానీయకపోతే జైలు భోజనమే తిని మనకోసం, మన హక్కులు, అధికారాల కోసం రాజేంద్రప్రసాద్‌గారు, 36 మంది ఎం.పి.టి.సిలు ఆ 5 రోజులు జైలులో నానా భాధలు, కష్టాలుపడ్డారు. జైలులో మన మహిళా ఎం.పి.టి.సిల మెడలలోని మంగళసూత్రాలను కూడా పోలీసులు తీసివేశారు. రాజేంద్రప్రసాద్‌గారిని, 36 మంది ఎం.పి.టి.సిలను జైలులో పెట్టడం, మంగళసూత్రాలను తీసివేయడం రాష్ట్రంలో పెద్ద సంచలనమైంది. అన్ని రాజకీయ పార్టీలు ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యను ఖండించాయి. రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాల్లోనూ మన ఎం.పి.టి.సిలు, సర్పంచ్‌లు రాజకీయాలకతీతంగా పెద్దఎత్తున ధర్నాలు, నిరసన ప్రదర్శనలు, రాస్తారోకోలతో భారీ ఎత్తున ఆందోళనలు చేయటంజరిగింది. అప్పుడే బడ్జెట్ సమావేశాలలో ఉన్న రాష్ట్ర శాసనసభ, శాసన మండలిలలో ఈ జైలు శిక్షలపై తీవ్రంగా గొడవజరిగింది. ప్రతిపక్ష నాయకులందరూ తీవ్రంగా ఖండించి మన ఎం.పి.టి.సిలకు సంఘీభావం ప్రకటించారు. అప్పట్లో ఇదోపెద్ద సంచలనాత్మక చర్చనీయాంశమైంది. అప్పటి నుంచి గత 7 సం॥లుగా ఇప్పటికీ ఆ కేసు నిమిత్తం నెలకోసారి వాయిదాకు ఏలూరు కోర్టుకు మన రాజేంద్రప్రసాద్‌గారు, 36 మంది ఎం.పి.టి.సిలు వెళ్లివస్తూనే ఉన్నారు. 13-4-2015న ఏలూరు కోర్టుకు వాయిదాకు



వచ్చారు. మరల 24-4-2015న వాయిదా ఉంది. ఆనాటి వారి త్యాగం, పట్టుదల ఫలితాలే ఈనాడు మనం అనుభవిస్తున్నామని గుర్తుంచుకోవాలి.

అందుకే మన జిల్లా ఎం.పి.టి.సిలం ముందు మన సమస్యలపైన సుధీర్ఘ కాలం పనిచేయడానికి మనం సంసిద్ధం కావాలి. అందుకు ముందుగా మన **"కృష్ణాజిల్లా ఎం.పి.టి.సిల సంఘం"** సంస్థాగతంగా పటిష్టంకావాలి. రాష్ట్రంలోని 22 జిల్లాలకు మనమే ఆదర్శవంతంగా ఉండాలి. రాజేంద్రప్రసాద్‌గారి వారసులుగా మనమూ పేరుప్రఖ్యాతులు తెచ్చుకోవాలి. అందుకే మండల స్థాయి కమిటీలను ఇటీవలనే ఎన్నుకొనినాము. మండల స్థాయిలోనేగాక నియోజకవర్గ, డివిజన్, జిల్లా స్థాయిలలోను మనం పటిష్టమైన కమిటీలను వేసుకోవాల్సి ఉంది. అంతేగాక మన **"కృష్ణాజిల్లా ఎం.పి.టి.సిల సదస్సు"**ను కూడా ఏర్పాటు చేసుకొని మన సమస్యలు, డిమాండ్లపైన కూడా విస్తృతంగా చర్చించుకొందాము. ఒక ఎజెండాను రూపొందించు కొందాము. భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకొందాము.

మిత్రులారా ! పంచాయతీరాజ్ వ్యవస్థలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అత్యంత కీలకమైన మండల పరిషత్ సభ్యులుగా ఎన్నికైన M.P.T.Cలం నేడు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోతున్నాము. 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం M.P.T.Cలకు రావాల్సిన నిధులు, విధులు, అధికారాలు రాక నిర్వీర్యమైపోతున్నాము. పంచాయతీరాజ్ వ్యవస్థలో అత్యంత కీలకమైన దశలోనున్న M.P.T.Cలం **"మనల్ని నమ్మి మనకు ఓటేసి గెలిపించిన మన గ్రామీణ ప్రజలకు"** తగిన న్యాయం చేకూర్చలేక, మన ప్రజలకు కావాల్సిన మౌలికమైన ప్రాథమిక సౌకర్యాలైన త్రాగునీరు, రోడ్లు, డ్రెయినేజీ, శానిటేషన్, లైటింగ్ మొ॥వి కల్పించలేక నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడు తున్నాము. మిగతా ప్రజాప్రతినిధుల మాదిరే ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నికల్లో గెలిచిన M.P.T.Cలకు కూడా వారి మాదిరే తగిన గౌరవ, మర్యాదలు, గుర్తింపు మనం సాధించుకోవాలి. అందుకోసం 73వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243G, 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న 29 అంశాలను మన మండల పరిషత్‌లకు, M.P.T.Cలకు సాధించుకోవాలి. ఆ 29 శాఖలకు చెందిన ఉద్యోగులను, నిధులను, విధులను, అధికారాలను మన మండల పరిషత్‌లకు బదిలీ చేయించు కోవాలి. చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా మన మండల పరిషత్‌లకు రావాల్సిన బాధ్యతలను, హక్కులను, అధికారాలను, నిధులను సాధించుకొన్నప్పుడే M.P.T.Cల వ్యవస్థ బలపడుతుంది. M.P.T.Cలకు గౌరవం లభిస్తుంది. ఒక విజయవంతమైన ప్రజాప్రతినిధులుగా M.P.T.Cలం గుర్తింపు పొంది, మన ప్రజలకు కావాల్సిన సౌకర్యాలను, సేవలను అందించగలుగుతాము.

ఆ లక్ష్యం సాధించాలంటే జిల్లాలోని M.P.T.Cలమంతా కుల, మత, ప్రాంత, రాజకీయాలకతీతంగా అందరం ఐక్యమై కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలపై రాజీలేని పోరాటాల్ని చేయవలసి ఉంది. మహాత్మా గాంధీ కలలుగన్న **"గ్రామ స్వరాజ్య"** సాధనే ధ్యేయంగా M.P.T.Cలమంతా రాజకీయాలకు అతీతంగా ఉద్యమించాలి. అందులో భాగంగానే 2001 సం॥లో ఉయ్యూరు జడ్.పి.టి.సిగా ఎన్నికైన రాజేంద్రప్రసాద్ గారి ఆధ్వర్యంలో **"ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్"** రాష్ట్రంలో ప్రప్రథమంగా స్థాపించబడినది. ఆ ఆశయసాధన కోసమే **"కృష్ణాజిల్లా M.P.T.C ల సంఘం"** రాష్ట్రంలోనే ప్రప్రథమంగా 2006 సం॥లో ఆనాడు ఉయ్యూరు M.P.T.Cగా ఉన్న **శ్రీ యలమంచిలి వెంకటబాబూ రాజేంద్రప్రసాద్** గారి నాయకత్వంలో స్థాపించబడింది. పిదప **"ఆంధ్రప్రదేశ్ M.P.T.Cల సంఘం"**గా మరియు **"ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్"**గా రాష్ట్ర స్థాయిలో ఏర్పడి రాజేంద్రప్రసాద్ గారి నాయకత్వంలో అనేక చారిత్రాత్మకమైన ఉద్యమాలను నిర్వహించి, అనేక డిమాండ్లను, హక్కులను, అధికారాలను, నిధులను సాధించుకుని మన M.P.T.Cలకు ప్రప్రథమంగా ఒక గుర్తింపు, గౌరవాల్ని సాధించుకోగలిగాము. అప్పుడే ప్రప్రథమంగా మన M.P.T.Cలకు రూ. 750/-ల గౌరవవేతనాన్ని మరియు ఇతర అనేక అధికారాల్ని, ప్రొటోకాల్స్‌ను 2007 సం॥లో రాజేంద్రప్రసాద్ గారి నాయకత్వంలో సాధించుకున్నాము. ఇంకా సాధించవలసింది చాలా ఉంది. అత్యంత ముఖ్యంగా అధికార వికేంద్రీకరణ, స్థానిక స్వపరిపాలన, స్వయం పోషకత్వాల్ని మనం సాధించుకోవాల్సి ఉంది. వాటికి అనుగుణంగా అనేక డిమాండ్లను సాధించుకొని మన సమస్యల్ని పరిష్కరించుకోవాల్సి ఉంది.చివరిగా "మండల ప్రభుత్వాలను", "మండల సచివాలయాలను" సాధించుకోవాల్సి ఉంది. అందుకు మన M.P.T.Cలలో రాజకీయాలకు అతీతంగా, ఐకమత్యంగా, రాజేంద్రప్రసాద్ గారు అందించిన ఉద్యమ స్ఫూర్తి ముఖ్యం. అందుకే మన సమస్యలపై చర్చించుకుని, మన సంఘాన్ని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పటిష్టపరుచుకోవడానికై భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడానికై **విజయవాడలో, 28-4-2015న, మంగళవారం, ఉదయం 10 గం॥లకు, జ్యోతికన్వెన్షన్ హాలులో (పాత జ్యోతిమహల్) (బెంజ్‌సర్కిల్ దగ్గర) "కృష్ణాజిల్లా M.P.T.Cల సదస్సు"ను** ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు మన M.P.T.Cల ఉద్యమ స్ఫూర్తిప్రదాత అయిన శ్రీ వై.వి.బిరాజేంద్రప్రసాద్ గార్ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించినాము. కనుక మీరు ఎటువంటి పరిస్థితులలోనూ మీకు ఎన్ని పనులున్నాసరే వాటిని వాయిదా వేసుకొని మరీ మీరు స్వయంగా 28న సదస్సుకు తప్పకహాజరై తగిన సలహాలు, సూచనలు ఇచ్చి మన M.P.T.Cల సదస్సును జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. సమావేశ హాలునందే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడమైనది. స్వీకరించగలరు. ఈ సదస్సుకు...

## ముఖ్యఅతిథి

# గౌ॥ శ్రీ యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్ గారు, Ex-M.L.C

అధ్యక్షులు - ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్
వ్యవస్థాపక అధ్యక్షులు - ఆంధ్రప్రదేశ్ M.P.T.Cల సంఘం
వ్యవస్థాపక అధ్యక్షులు - ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం

## గౌరవ అతిథులు

**గౌ॥ శ్రీ పుసులూరి నరేందర్ గారు, (ఖమ్మం జిల్లా)**
గౌరవఅధ్యక్షులు - తెలంగాణా పంచాయతీరాజ్ ఛాంబర్

**గౌ॥ శ్రీ చింపుల సత్యనారాయణరెడ్డి గారు, (రంగారెడ్డి జిల్లా)**
అధ్యక్షులు - తెలంగాణా పంచాయతీరాజ్ ఛాంబర్

**గౌ॥ శ్రీ పూస్కూరు అశోక్‌రావు గారు, (కరీంనగర్ జిల్లా)**
ఉపాధ్యక్షులు - తెలంగాణా పంచాయతీరాజ్ ఛాంబర్

**గౌ॥ శ్రీ బిర్రు ప్రతాప్‌రెడ్డి గారు, (కర్నూలు జిల్లా)**
ప్రధాన కార్యదర్శి - ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్

**గౌ॥ శ్రీ సింగం శెట్టి సుబ్బరామయ్య గారు, (తిరుపతి)**
ఉపాధ్యక్షులు - ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్

**గౌ॥ శ్రీ వై.వినోద్‌రాజు గారు, (విశాఖ జిల్లా)**
అధ్యక్షులు - విశాఖ జిల్లా M.P.Pల సంఘం

**గౌ॥ శ్రీ వి.లక్ష్మిసుమంత్‌నాయుడు గారు, (శ్రీకాకుళం జిల్లా)**
అధ్యక్షులు - శ్రీకాకుళంజిల్లా ఎం.పి.పిల సంఘం

**గౌ॥ శ్రీ పరిమి రవికుమార్ గారు, (పశ్చిమగోదావరి జిల్లా)**
అధ్యక్షులు - పశ్చిమగోదావరి జిల్లా ఎం.పి.పిల సంఘం

**గౌ॥ శ్రీ దేవినేని రాజా గారు, (కృష్ణా జిల్లా)**
అధ్యక్షులు - కృష్ణాజిల్లా ఎం.పి.పిల సంఘం

**గౌ॥ శ్రీ ఎన్.మల్లిఖార్జునరావు గారు, (కృష్ణా జిల్లా)**
అధ్యక్షులు - కృష్ణాజిల్లా జడ్.పి.టి.సిల సంఘం

**గౌ॥ శ్రీ పి.రామారెడ్డి గారు, (తూర్పు గోదావరి జిల్లా)**
రాష్ట్ర మాజీ అధ్యక్షులు - ఆం.ప్ర. సర్పంచ్‌ల సంఘం

**గౌ॥ శ్రీ జగ్గాల రవి గారు, (అనంతపురం జిల్లా)**
ఉపాధ్యక్షులు - ఆం.ప్ర. పంచాయతీరాజ్ ఛాంబర్

**గౌ॥ శ్రీ వీరంకి గురుమూర్తి గారు, (కృష్ణా జిల్లా)**
ఉపాధ్యక్షులు - ఆం.ప్ర. పంచాయతీరాజ్ ఛాంబర్

**గౌ॥ శ్రీ వెల్ది శ్రీనివాసరావు గారు, (కృష్ణా జిల్లా)**
కార్యదర్శి - ఆం.ప్ర. పంచాయతీరాజ్ ఛాంబర్

**గౌ॥ శ్రీ అనగాని రవి గారు, (కృష్ణా జిల్లా)**
ప్రధాన కార్యదర్శి - కృష్ణాజిల్లా సర్పంచ్‌ల సంఘం

**గౌ॥ శ్రీ బత్తిన దాసు గారు, (కృష్ణా జిల్లా)**
కార్యదర్శి - ఆం.ప్ర. పంచాయతీరాజ్ ఛాంబర్

**గౌ॥ శ్రీ గుత్తా శివరామకృష్ణ గారు, (కృష్ణా జిల్లా)**
కార్యదర్శి - ఆం.ప్ర. పంచాయతీరాజ్ ఛాంబర్

**గౌ॥ శ్రీ మూడే శివశంకర్ గారు, (కృష్ణా జిల్లా)**
ప్రధానకార్యదర్శి - కృష్ణాజిల్లా ఎం.పి.టి.సిల సంఘం

**గౌ॥ శ్రీ పమిడి వెంకట్రావు గారు, (ప్రకాశం జిల్లా)**
అధ్యక్షులు - ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం

**గౌ॥ శ్రీ ముల్లంగి రామకృష్ణారెడ్డి గారు, (కృష్ణా జిల్లా)**
ప్రధాన కార్యదర్శి - ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం

**గౌ॥ శ్రీ చింతా కిరణ్‌యాదవ్ గారు, (చిత్తూరు జిల్లా)**
అధ్యక్షులు - చిత్తూరు జిల్లా ఎం.పి.టి.సిల సంఘం

**గౌ॥ శ్రీ ధర్మవరం వాసు గారు, (కర్నూలు జిల్లా)**
అధ్యక్షులు - కర్నూలు జిల్లా ఎం.పి.టి.సిల సంఘం

**గౌ॥ శ్రీ దిరిశాల భీమరాజు గారు, (పశ్చిమగోదావరి జిల్లా)**
కన్వీనర్ - పశ్చిమగోదావరి జిల్లా ఎం.పి.టి.సిల సంఘం

**గౌ॥ శ్రీ జల్లు చంద్రమౌళి గారు, (శ్రీకాకుళం జిల్లా)**
అధ్యక్షులు - శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘం

**గౌ॥ శ్రీ కె.సత్యనారాయణ గారు, (విజయనగరం జిల్లా)**
అధ్యక్షులు - విజయనగరంజిల్లా సర్పంచ్‌ల సంఘం

**గౌ॥ శ్రీ వి.వెంకటేశ్వర్రావు గారు, (విశాఖ జిల్లా)**
అధ్యక్షులు - విశాఖజిల్లా సర్పంచ్‌ల సంఘం

**గౌ॥ శ్రీ కె.మధుసూధనరావు గారు, (గుంటూరు జిల్లా)**
అధ్యక్షులు - గుంటూరు జిల్లా సర్పంచ్‌ల సంఘం

**గౌ॥ శ్రీ జి.యదుశేఖర్‌నాయుడు గారు, (చిత్తూరు జిల్లా)**
అధ్యక్షులు - చిత్తూరు జిల్లా సర్పంచ్‌ల సంఘం

**గౌ॥ శ్రీ ఎస్.శ్రీధర్‌రెడ్డి గారు, (కర్నూలు జిల్లా)**
అధ్యక్షులు - కర్నూలు జిల్లా సర్పంచ్‌ల సంఘం

**గౌ॥ శ్రీ పి.హనుమంతరెడ్డి గారు, (అనంతపురం జిల్లా)**
అధ్యక్షులు - అనంతపురం జిల్లా సర్పంచ్‌ల సంఘం

**గౌ॥ శ్రీ మీనాక్షినాయుడు గారు, (కర్నూలు జిల్లా)**
అధ్యక్షులు - కర్నూలు జిల్లా జడ్.పి.టి.సిల సంఘం

**గౌ॥ శ్రీ ఎస్.చంద్రమోహన్ గారు, (శ్రీకాకుళం జిల్లా)**
అధ్యక్షులు - శ్రీకాకుళం జిల్లా జడ్.పి.టి.సిల సంఘం

**గౌ॥ శ్రీ ఎం.అప్పలనాయుడు గారు, (విజయనగరం జిల్లా)**
అధ్యక్షులు - విజయనగరం జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్

**గౌ॥ శ్రీ కె.అప్పలనాయుడు గారు, (శ్రీకాకుళం జిల్లా)**
కార్యదర్శి - ఆం.ప్ర. పంచాయతీరాజ్ ఛాంబర్

**గౌ॥ శ్రీ పిల్లి సత్తిరాజు గారు, (పశ్చిమగోదావరి జిల్లా)**
గౌరవ సలహాదారు - ఆం.ప్ర. పంచాయతీరాజ్ ఛాంబర్

అందరికీ
ఇదే మా ఆహ్వానం...

నమస్కారాలతో..

**శ్రీ కాసరనేని మురళి M.P.T.C**

అధ్యక్షులు - కృష్ణాజిల్లా ఎం.పి.టి.సిల సంఘం
వణుకూరు, పెనమలూరు మండలం
సెల్ : 93921 20399, 95023 72223

